ఎస్సి,ఎస్టి కేసులో నిందితుడికి జీవిత ఖైదు

-వికారాబాద్ జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి

కోట్‌పల్లి, ధారూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: ఎస్సి,ఎస్టి,కేసులో నిందితుడికి జీవితఖైదు పడిన సంఘటన కోట్‌పల్లి పోలీసుస్టేషన్‌పరిధిలో చోటుచేసుకుంది. వికారాబాద్ జిల్లా ఎస్పీ కె,నారాయణరెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 2017 సంవత్సరంలో కోట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌పరిధిలో నమోదైన ఎస్సి,ఎస్టి నేరంలో నిందితుడికి జీవితఖైదు, రూ.15వేలు జరిమానావిధిస్తూ గౌరవ స్పెషల్‌సెషన్స్ (ఎస్సి,ఎస్టి)కోర్టు జడ్జి ఎం.భవాని బుధవారం తీర్పువెల్లడించారు. 30.03.2017 ఉదయం 6గంట లసమయంలో కోట్‌పల్లిగ్రామంలోని కత్వకిందిప్రాంతంలో దొరటి నర్సయ్య శవాన్నిపరిశీలించి, తన తమ్ముడిభార్య అడివమ్మగాగుర్తించి ఫిర్యాదుచేయగా అనుమానాస్పదమృతికింద పోలీసులు కేసు నమోదుచేశారు. ఈకేసుతీవ్రతను పరిగణనలోకితీసుకొని నిందితుడు ఎర్రగొల్ల మహేష్ హత్యకుపాల్పడ్డాడని నిర్ధారించి అరెస్టుచేశారు. గౌరవస్పెషల్‌సెషన్స్ (ఎస్సి,ఎస్టి)కోర్టుజడ్జి ఎం.భవాని నిందితుడికిజీవిత ఖైదు,రూ.15వేలు జరిమానావిధిస్తూ తీర్పువెల్లడించారు. స్పెషల్ పిపి ఎస్.ప్రతాప్‌రెడ్డి, ఇన్వెస్టిగేషన్ అధికారులు, వికారాబాద్ డిఎస్పి శిరీషరాఘవేందర్, సిఐ ఉపేందర్, ప్రస్తుత డిఎస్పి ఎస్,శ్రీనివాస్‌రెడ్డి, ట్రీఫింగ్ ఆఫీసర్ శ్రీనివాస్‌గౌడ్, సిడిఓ మహేశ్వర్‌రెడ్డిని ఎస్పీ కె.నారాయణరెడ్డి అభినందించారు.

సమాజ హితం కోసమే భజరంగ్‌దళ్

-గూడెం రమేష్ ఆధ్వర్యంలో నూతన కమిటీ

మొయినాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: భజరంగ్‌దళ్ పాలమూరు విభాగ్ సంయోజక్ గూడెం రమేష్ ఆధ్వర్యంలో మొయినాబాద్‌మండల నూతనకమిటీ ఎన్నిక భజరంగ్‌దళ్ సమాజహితంకోసం పని చేస్తుందని, ఇంకా నూతన నాయకులు అదేదారిలో పనిచేయాలని గూడెం రమేష్ పిలుపునిచ్చారు.బుధవారం మొయినాబాద్‌మండల భజరంగ్‌దళ్ నూతనకమిటీ వేయాడానికి ముఖ్యఅతిథులుగా గూడెం రమేష్ హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తి నిర్మాణం సమాజహితం సనాతనధర్మపరిరక్షణకోసం పనిచేయాలని సూచించారు.భజరంగ్‌దళ్ మండల సంయోజక్ అధ్యక్షునిగా విజయ్ పాండు,సహసంయోజక్ శ్రీధర్, శ్రావణ్, విద్యార్థిప్రముఖ్ శజవ యాదవ్, సాప్తాహిక్‌మిలన్, ప్రముఖ్ భరత్‌యాదవ్, గోరక్షప్రముఖ్ నరేందర్‌రెడ్డి. శ్రీనివాసులును మండల నూతనకమిటీలో ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో భజ్‌రంగ్‌దళ్ అనంతరగిరి జిల్లా సహా ప్రముఖ్ రమేష్‌చారి, విశ్వహిందూపరిషత్ గోసురక్ష ప్రముఖ్ కాసుల సురేష్‌గౌడ్, మండల పూర్వపు భజరంగ్‌దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిసి రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించండి

-షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

-ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద పోరాటం

జంతర్‌మంతర్ వద్ద మాట్లాడుతున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిసిలకు విద్య,ఉద్యోగ,రాజకీయరంగాల్లో 42శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. ఢిల్లీలో జరిగిన ఆందోళన కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈబిల్లు ద్వారా బిసి ఉపకులాలలో ఉన్న అన్నివర్గాలకు మరింతమెరుగ్గా ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, బిసి ఎమ్మెల్యే, బిసి మేధావులు, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే స్పందన ఉన్నా అధికారుల నుండి చర్యలు లేవు

-బోరుమోటర్ల మరమ్మతులపై నిర్లక్ష్యపువైఖరికి ప్రజల ఆవేదన

శిథిలావస్థలో ఉన్న బోరు మోటర్

కొత్తూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

కొత్తూర్‌మున్సిపాలిటీలో ప్రజాసమస్యల పరిష్కారం కోసం స్థానిక ఎమ్మెల్యేని కలిసి వినతిపత్రం అందజేసినవెంటనే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందించి అధికారులకు సమస్యను పరిష్కరించాలని సూచించినా ఇప్పటివరకు అధికారులనుండి ఎలాంటి ప్రత్యుత్తరం లేదు. తిమ్మాపూర్‌లో మిషన్ భగీరథ నీళ్లులేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మిషన్‌భగీరథపై స్పందించి మరమ్మతులు చేయించారు. అప్పుడుమాత్రం ట్రయల్ రన్‌గా పదిరోజులు నీటిని పంపించారు. ఇక అంతే ఇప్పటివరకు మిషన్‌భగీరథ నీళ్లేలేవు. ముఖ్యంగా బోరుమోటర్ల మరమ్మతులవిషయంలో ఎమ్మెల్యేచెప్పినా పట్టించుకునేధోరణి మున్సిపల్ అధికారుల్లో కనిపించకపోవడం గమనార్హం. బిజెపి మహబూబ్‌నగర్ పార్లమెంట్ కోకన్వీనర్, మాజీ ఎంపిటిసి అమ్డాపురం నరసింహగౌడ్ మాట్లాడుతూ, ప్రజలసమస్యలను అధికారులకు తెలియజేసినప్పటికీ ఎటువంటిచర్యలు తీసుకోలేదు. దీనిని బిజెపి తీవ్రంగా ఖండిస్తుంది. సమస్యల పట్ల అధికారుల నిర్లక్ష్యంకొనసాగితే, బిజెపి ప్రజలతరపున నిలబడి నిరసనకార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు. అధికారులు తక్షణమే స్పందించి, బోరుమోటర్ల మరమ్మతులను పూర్తి చేయాలని బిజెపి నాయకత్వం డిమాండ్‌చేసింది. సమస్యల పరిష్కారం త్వరగా జరగకపోతే, ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతంచేయడం తప్పదని స్పష్టంచేశారు.

రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ

-ఈ నెల 14వ తేదీవరకు గడువు పొడిగింపు: జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

తెలంగాణ ఎస్టీ నిరుద్యోగ యువతీయువకులు స్వయం ఉపాధి పథకాలు పొందటానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్‌యువవికాసంపథకం కోసం దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 14వ తేదీవరకు గడువుతేదీని ప్రభుత్వం పొడిగించినట్లు మేడ్చల్ జిల్లాకలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ఉన్న ఆసక్తికల్గి ఉన్న ఎస్టీ యువతీయువకులు(గిరిజన) నిరుద్యోగులు ఒబిఎంఎంఎస్ ఆన్‌లైన్ పోర్టల్‌లో వెబ్‌సైట్‌లో దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చని అన్నారు. 21-55 వ్యవసాయేతర, 21 నుంచి 60 వ్యవసాయం, అర్హత ప్రమాణాలు, రేషన్‌కార్డు లేనివారు ఎంఆర్‌ఓద్వారా జారీచేసిన ఆదాయధృవపత్రం, సంవత్సర ఆదాయం గ్రామీణప్రాంతం వారికి 1,50,000రూపాయలు లోపు, పట్టణప్రాంతం వారికి 2,00,000రూపాయలు లోపు ఉండాలన్నారు. వెబ్‌సైట్ గతనెల 17వతేదీ నుంచి ఏప్రిల్ 14వ తేదీవరకు అందుబాటులో ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంనందు సంప్రతించవచ్చని అన్నారు. దీనికోసం ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు లేదా ఆదాయం ధృవీకరణపత్రం, కుల ధృవీకరణపత్రం (తెలంగాణ ఏర్పడిన తరువాత జారీచేయబడిన సర్టిఫికెట్), శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్(రవాణారంగ పథకాలకు), పట్టాదారు పాసుబుక్ (వ్యవసాయ పథకాలకు), సదరం సర్టిఫికెట్ (పిడబ్ల్యుడిల కోసం), పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోగ్రాఫ్, దుర్బల సమూహ ధృవీకరణపత్రం (మండలస్థాయి కమిటీ ధృవీకరించబడింది), ఇతరషరతులు ఐదు సంవత్సరాల వ్యవధిలోపు కుటుంబంలో ఒక స్వయంఉపాధిపథకానికి పరిమితం చేయబడుతుందని అన్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని జిల్లా షెడ్యూల్డ్‌కులాల ఆర్థిక సహకార సంస్థ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకంను అమలు చేయనున్నారు.

నిబంధనలు పాటించని ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు

-మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సి.ఉమాగౌరి

భవిష్య వెల్‌విషర్ హాస్పిటల్స్‌పై వైద్య అధికారుల దాడి, తనిఖీలు చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సి,ఉమాగౌరి, పలువురు అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

జిల్లాలో నియమనిబంధనలు పాటించని ప్రైవేట్ హాస్పిటల్స్‌పై తగుచర్యలు తీసుకుంటున్నట్లు, జిల్లాలోని చెంగిచెర్లలో ఉన్న భవిష్య వెల్‌విషర్ హాస్పిటల్స్ నియమనిబంధనలు పాటించనందున భారీజరిమానా విధించినట్లు, ఆహాస్పిటల్‌రిజిస్ట్రేషన్‌ను రెండునెలలపాటు తాత్కాలికంగా సస్పెండ్ చేసినట్లు మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సి.ఉమాగౌరి పేర్కొన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య, పోలీసు, రెవెన్యూ అధికారులతో కలిసి ఆ హాస్పిటల్‌ను ఆకస్మికంగాసందర్శించి తనిఖీలుచేసినట్లు ప్రభుత్వనియమనిబంధనలకు ఆహాస్పిటల్ విరుద్ధంగా నడుస్తున్నట్లు, ఉల్లంఘనలు గుర్తించబడినట్లు డాక్టర్ సి.ఉమాగౌరి పేర్కొన్నారు. అర్హతకల్గిన డాక్టర్లులేకున్నా సేవలను ప్రకటనచేయటం, అర్హత కల్గిన మెడికల్ డాక్టర్ లేకపోవటం, అర్హతకలసిబ్బంది నియామకంలేకపోవటం, అధికశక్తికల్గినమందుల తప్పుడువినియోగం, అనధికార వైద్యచికిత్సలు, లైసెన్స్‌పొందిన పారామెడికల్ సిబ్బందిని నియమించకపోవటం జరిగినందున జిల్లాలోనిచెంగిచర్లలో ఉన్న భవిష్యవెల్‌విషర్‌హాస్పిటల్స్‌పై తీవ్రమైనచర్యలు తీసుకోవటం జరిగిందని ఆమెవివరించారు. ఈహాస్పిటల్‌ను డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సి.ఉమాగౌరి ఆధ్వర్యంలో క్లినికల్ ఎస్టాబిలిష్‌మెంట్ యాక్ట్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ గీత, అసిస్టెంట్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వినోద్‌తోపాటు రెవెన్యూ, పోలీస్‌శాఖల అధికారుల సమక్షంలో తనిఖీ నిర్వహించగా అనేక ఉల్లంఘనలు గుర్తించబడినట్లు తెలిపారు. ఆసుపత్రి యాజమాన్యంకు 5 లక్షలరూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. హాస్పిటల్ రిజిస్ట్రేషన్‌ను కూడా 60రోజుల పాటు తాత్కాలికంగా సస్పెండ్ చేసినట్లు, మేనేజ్‌మెంట్‌పై క్రిమినల్ కేసుల కూడా చేయటానికి ఆదేశాలు ఉన్నట్లు తెలిపారు.

అంగరంగవైభవంగా శ్రీవేంకటేశ్వరస్వామి రథోత్సవం

-ప్రత్యేక పూజలు నిర్వహించిన సిఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

రథోత్సవంలో పాల్గొన్న సిఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు



స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కాడెద్దుల బండలాగుడు పోటీల్లో పాల్గొన్న మంత్రి మహెందర్‌రెడ్డి

కొడంగల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

కొడంగల్ ప్రాంతవాసులు ఇలవేల్పుగా భావించే శ్రీమహలక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా కొనసాగుతున్నాయి. గత10 రోజులుగా భక్తులకోలాహలంమధ్య కొనసాగుతున్న బ్రహ్మోత్సవాల్లో కలియుగ శ్రీనివాసుడు రోజుకో వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తుండడం ప్రాధాన్యతను సంతరించుకుంది. బుధవారం స్వామివారి రథోత్సవం సందర్భంగా ఉదయంవేళల్లో టిటిడి అర్చకులు శ్రీబాలాజీ ప్రత్యేకపూజలు నిర్వహించి సా స్వామివారి రథాన్ని ముందుకు నడిపించారు. రథోత్సవం జాతరస్థలం వరకు బాలాజీ మాడవీధుల గుండా బయలుదేరి వెళ్తుండగా భక్తులు స్వామివారిని దర్శించుకొని పులకించిపోయారు. బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు కూతురు నైనషారెడ్డి, అల్లుడు సత్యనారాయణరెడ్డి దంపతులు హాజరై స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు, ధర్మకర్తలు తీర్థప్రసాదాలను అందించారు.

బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి...

శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి రథోత్సవంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసంద ర్భంగా ఆలయ అర్చకులు, ధర్మకర్తలు స్వామివారి కండువాలు, తీర్థప్రసాదాలను అందించారు. అనం తరం జాతరస్థలంలో కొనసాగుతున్న కాడెద్దుల బండలాగుడు పోటీలను మాజీ ఎమ్మెల్యే తిల కించారు.

బ్రహ్మోత్సవాల్లో ఆకట్టుకున్న బండలాగుడు పోటీలు...

స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం జాతరస్థలంలో నిర్వహించిన ఎద్దులబండలాగుడు పోటీలు ఆకట్టుకున్నాయి. పోటీల్లో కొడంగల్‌తో పాటు పరిసరగ్రామాలకుచెందిన పలువురు రైతుల ఎద్దులు పాల్గొన్నాయి. పోటీల్లో మొదటి బహుమతి పట్టణానికి చెందిన దండ్ల అంజికి చెందిన ఎద్దులు గెలుపొందగా 25తులాల వెండికడియాన్ని మాజీసర్పంచ్ శంకర్‌నాయక్ అందజేశారు. అలాగే బాకారం రుత్విక్‌రెడ్డికి చెందిన కాడెద్దులు ద్వితీయ బహుమతి పొందాయి. అలాగే మద్దూర్ వెంకటయ్యకుచెందిన కాడెద్దులు తృతీయ బహుమతి సాధించాయి.

నిరుపేద కుటుంబానికి నాణ్యమైన సన్న బియ్యం

-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

సన్నబియ్యంపంపిణీ ప్రారంభిస్తున్న అసెంబ్లీస్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

ప్రతి పేదకుటుంబానికి నాణ్యమైన సన్నబియ్యాన్ని పంపిణీ చేయ నున్నట్లు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో పాత గంజిలోని చౌకధర దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సభాపతి ప్రారంభించారు. ఈసందర్భంగా సభాపతి ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 3కోట్ల 10లక్షల మంది లబ్ధిదారులకు ప్రజాపంపిణీ పథకంలో భాగంగా చౌకధరల దుకాణాలు ద్వారా అర్హులైన ప్రతి పేదకుటుంబానికి ఒక్కొక్కరికి 6కిలోలచొప్పున సన్నబియ్యాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10లక్షల నూతన రేషన్‌కార్డుల ం మంజూరుచేసినట్లు ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లాలో నూతనంగా 22,404 రేషన్‌కార్డుల ం మంజూరుచేయడం జరిగిందని ఆయనతెలిపారు. జిల్లావ్యాప్తంగా 2,48,122 రేషన్‌కార్డుల ద్వారా 8,52,122మంది లబ్ధిదారులకు చౌకధరల దుకాణాలద్వారా నెలకు 5,582 మెట్రిక్ ట న్నుల సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు స్పీకర్ తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లాకలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, డిసిసిబి డైరెక్టర్ కిషన్‌నాయక్, ఆర్డీవో వాసుచంద్ర, జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్‌బాబు, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పోరాటపటిమ ఎంతో ఆదర్శవంతం

-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

బడుగు, బలహీనవర్గాలు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పోరాటపటిమ ను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లాకలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశమంది రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా విచ్చేసిన కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలనగావించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్టమొదటి మహాయోధుడు సర్దార్ సర్వాయిపాపన్న అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీతకార్మికుడిగా తనప్రస్థానంలోభాగంగా పోరాటంసలిపిన మహాయోధుడని అన్నారు. ఎటువంటి అండదండలులేకుండా బడుగుకులాలను ఏకంచేసి ప్రజలు పీడిస్తున్న క్రమంలో వారికి అండగా పోరాటంచేశారని గుర్తుచేశారు.

కార్యక్రమంలో అదనపుకలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, డిబిసిడిఓ ఉపేందర్, ఎస్సీ,ఎస్టీ అభివృద్ధి అధికారులు మల్లేశం, కమలాకర్‌రెడ్డి, డిపిఓ జయసుధ, డిఎంహెచ్ వెంకటరమణ, మిషన్ భగీరథ ఇఇ చల్మారెడ్డి, జిల్లా ఏబిసిడిఓ భీమరాజు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అధికారులు

అసైన్డ్ భూములపై రియల్టర్ల కన్ను

-నకిలీ ఆర్మీ, సర్టిఫికెట్లు సృష్టించి అమ్ముతున్నట్లు ఆరోపణలు

-కబ్జాభూముల్లో అక్రమకట్టడాలు ఆపాలని ఎంపిఓ, పంచాయతీ కార్మదర్శికి నాయకుల వినతి

పంచాయతీకార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న మండల సమాచారహక్కుల చట్టం సభ్యులు గోపాల్ తదితరులు

పూడూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

అవి అసైన్డ్‌భూములు. ప్రస్తుతం వాటిధర కోట్ల రూపాయల్లో పలుకుతోంది. వాటిపై ప్రజాప్రతినిధులతోపాటు ప్రతి ఒక్కరికన్ను పడింది. దానికితోడుగా ప్రభుత్వాధికారులు సైతం వత్తాసుపలకడంతో పేదలకుచెందాల్సిన భూములుకాస్తా పలుకుబడి ఉన్నోళ్ల పాలవుతుందని ఈప్రాంతప్రజల ఆరోపణ. ఇట్టి భూములు ఎక్కడోలేవు. రాష్ట్రరాజధానికి కూతవేటు దూరంలో నాటి ఉమ్మడిరంగారెడ్డిజిల్లా, నేటి వికారాబాద్‌జిల్లా పూడూరుమండలం ఎన్కెపల్లి, తదితర గ్రామాల్లో ఉన్నాయి. ప్రస్తుతం వీటివిలువ రూ.2నుండి 3కోట్లపైనే. అయితే ఈ గ్రామాల్లోని ప్రభుత్వ భూములను గతంలో కొందరు నిరుపేద రైతులకు ప్రభుత్వం పట్టాసర్టిఫికెట్లు జారీచేసింది. కానివారికి హద్దులు చూపించలేదు. అధికారులనిర్లక్ష్యంవల్ల ఇట్టి భూముల విస్తీర్ణంకంటే ఇబ్బడిముబ్బడిగా అందజేసిన సర్టిఫికెట్లే ఎక్కువగా ఉన్నట్లుకూడా ఆరోపణలు ఉన్నాయి. అయితే సర్టిఫికెట్లు పొందిన నిరుపేదరైతులు ఎక్కడో ఓచోట తమకు అనుకూలించే విధంగా వ్యవసాయం సాగుచేస్తూ ఉన్నారు. కాలక్రమేణా అధికారులు మారడం, ఇక్కడిభూములకు రెక్కలు రావడంతో ప్రతిఒక్కరి కన్ను ఇట్టి భూములపై పడి కొందరు రియాల్టర్లు రైతులను భయభ్రాంతులకు గురిచేసి అతి తక్కువ ధరలకు భూములను కొనుగోలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉండగా, మరికొందరు ప్రజా ప్రతినిధుల అండతో నకిలీ ఆర్మీ సర్టిఫికెట్లు సృష్టించి సొమ్ముచేసుకునేవిధంగా ప్రయత్నిస్తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇందులో భాగంగానే మండలం పరిధిలోని ఎన్కెపల్లి గ్రామానికి చెందిన సర్వేనెంబరు 99బై2లో 108ఎకరాల విస్తీరణపు అసైన్డ్ భూములు ఉన్నాయి. వీటిలో మైసోల్ల శాంతమ్మ అనే మహిళకు ఉన్న 5ఎకరాల భూమిపై కొందరు వ్యక్తులు గతంలో నకిలీ ఆర్మీ సర్టిఫికెట్లు సృష్టించి నగరానికి చెందిన శ్రీధర్‌రావు అనేవ్యక్తికి విక్రయించినట్లు ఆరోపిస్తూ ఇట్టి భూమిలో చేపడుతున్న అక్రమ కట్టడాలు ఆపాలని కోరుతూ మండల సమాచారహక్కు చట్టం సభ్యులు చాకలి గోపాల్, బిజెవైఎం మండల నాయకులు శ్రీశైలం, మన్నెగూడ రాములు బుధవారం పూడూరు మండలం మన్నెగూడలో ఎంపిఓ సుందర్ సమక్షంలో ఎన్కెపల్లిగ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సర్వేనెంబరులో సుమారు 13మంది ప్రైవేటు వ్యక్తులు 65ఎకరాల వరకు భూములను కబ్జాచేసినట్లు వీటిలో ఎలాంటి అక్రమకట్టడాలకు అనుమతులు ఇవ్వకూడదనికోరగా, ఈవిషయం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగుచర్యలు తీసుకుంటామని ఎంపిఓ తెలిపారు.

ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడి నేపథ్యంలో

ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్‌నాయక్ అరెస్టు

రాంబల్‌నాయక్‌ను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

షాద్‌నగర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

లంబాడీలకు మంత్రిపదవి ఇవ్వాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా గిరిజనుల ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతంచేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని లంబాడహక్కుల పోరాటసమితి పిలుపునిచ్చిన నేపథ్యంలో ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్రఅధ్యక్షుడు ముడావత్‌రాంబల్‌నాయక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం ఉదయం కేశంపేటమండల పోలీసులు రాంబల్‌నాయక్‌ను అదుపులోకితీసుకొని స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా రాంబల్‌నాయక్ మీడియాకు విడుదలచేసిన ప్రకటనలో పేర్కొంటూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతులను నొక్కడం కోసమే రేవంత్‌రెడ్డి సర్కారు రాష్ట్రవ్యాప్తంగా గిరిజన నాయకులను అరెస్టుచేస్తుందని ఇదిపూర్తిగా ప్రజాస్వామ్యవిరుద్ధమని పేర్కొన్నారు. అరెస్టుచేసిన లంబాడీలను బేషరతుగా వెంటనేవిడుదలచేయాలని ఆయన డిమాండ్‌చేశారు. అదేవిధంగా తెలంగాణ గిరిజనసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్‌నాయక్‌ను కూడా పోలీసులు అరెస్టుచేశారు.

గుర్తు తెలియని మహిళ దారుణ హత్య .!

పెద్దేముల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

ఓ గుర్తు తెలియని మహిళను గుర్తుపట్టకుండా ముఖాన్ని కాల్చి దారుణంగా హత్యచేశారు. ఈసంఘటన వికారాబాద్‌జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలంలో కలకలం రేపింది. గ్రామ శివారులోని ఓ నీటిగుంతలో సుమారు 35ఏండ్ల మహిళ మృతదేహాన్ని బుధవారం ఉదయం స్థానికులు గుర్తించారు. వెంటనే విషయాన్ని పెద్దేముల్‌పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించారు. సంఘటనాస్థలంలో గుర్తుతెలియని మహిళను హత్యచేసి చీరతో ముఖాన్ని కాల్చినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఘట్‌కేసర్‌లో బాలిక అదృశ్యం

ఘట్‌కేసర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

ఇంటిముందు ఆడుకుంటున్న ఓబాలిక అదృశ్యమైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బ్రతుకుతెరువు కోసం ఘట్‌కేసర్‌కు వచ్చి కూలీపని చేసుకుంటూ నివాసం ఉంటున్న గుంజ స్రవంతి (35)కి ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు. బుధవారం ఉదయం 11:30 గంటలకు తనకూతురు(9) ఇంటిముందు ఆడుకుంటుందని తాను ఇళ్లలో పని చేయడానికి వెళ్లి తిరిగి మధ్యాహ్నం 12గంటలకు వచ్చిచూడగా కనిపించలేదని చుట్టుపక్కల వెతికినా ఎలాంటి ఫలితం లేదని నీలంరంగు డ్రెస్ వేసుకుందని ఛామనచాయ రంగులో ఉంటుందని 4 అడుగుల ఎత్తు ఉంటుందని తల్లి స్రవంతి ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదుచేయగా బాలిక మిస్సింగ్‌కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పంద

ఎన్నో ఏళ్లుగా నివాసముంటున్న వారికి అనుమతులు ఇవ్వాలి : ఎమ్మెల్యే కృష్ణారావు

కలెక్టర్ గౌతమ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: కెపిహెచ్బి కాలనీలోని సర్వేనెంబర్ 145, 163 లో గల సర్దార్ పటేల్ నగర్, వసంత్ నగర్, భగత్ సింగ్ నగర్ ఫేస్ 1,2, సీబీసీఐడీ, శిల్పా, ఎన్ ఆర్ ఎస్ ఐ కాలనీ డైమండ్ ఎస్టేట్ పరిధిగల ప్రాంతాల్లో భవన నిర్మాణాలకు ప్రభుత్వం అనుమతి నిరాకరించిన వేళ బుధవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో అన్ని కాలనీల అధ్యక్షులతో కలెక్టర్ గౌతం పొట్రుకు స్థానిక కాలనీవాసులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నివాసముంటున్న ఈ ప్రాంతాల్లో ప్రజలను ఇబ్బందులు గురి చేస్తూ వారి స్థలాల్లో ఇళ్ల నిర్మాణం చేసుకోవాలన్నా కూడా ప్రభుత్వ అనుమతి నిరాకరించిన సందర్భంలో ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే దీనిపై స్పందించి ప్రజలకు మేలు కలిగేలా చూడాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి కాలనీల అసోసియేషన్ అధ్యక్షులు నాగేశ్వరరావు, నాగిరెడ్డి, హనుమంతరావు, సాంబశివరావు, ప్రభాకర్, రామారావు, శిల్పా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మిక రాష్ట్ర మహాసభ గోడ పత్రిక విడుదల

గ్రామ పంచాయితీ కార్మిక రాష్ట్ర మహాసభ గోడ పత్రికను ఆవిష్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ టీయుసీఐ అనుబంధ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 5న జరుగుతుంది. ఈ మహాసభలకు సంబంధించిన గోడపత్రికను విద్యానగర్‌లోని యూనియన్ కార్యాలయంలో టీయుసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సూర్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఎల్. వర్మ ఎం. హర్వేల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి సి. వెంకటేష్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ రాష్ట్ర మహాసభలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి జి.పి. కార్మికులు హాజరై భవిష్యత్ వర్తవ్యాలను రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. నేడు పెరిగి పోతున్న ధరలు చాలీచాలని జీతభత్యాలతో వెలకు కేవలం రూ.9,500లతో జీవించరం గగనంగా మారింది. జి.పి. కార్మికులకు మున్సిపల్ కార్మికుట మాదిరి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పి.ఎఫ్, ఈఎస్ఐలను అమలు చేయాలని సాగే ఉద్య మంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని, అన్ని అంశాలలో చర్చించడం జరుగుతుందన్నారు.

5న గజల్, నృత్య ,సంగీత ఉత్సవాలు

హైదరాబాద్ ఏప్రిల్2, ప్రభాతవార్త : చారిత్రాత్మక చౌమహల్లా ప్యాలెస్ లో జంట నగరాల కళాప్రియుల కోసం గజల్, నృత్య మరియు సంగీత ఉత్సవాలు చౌమహల్లా ప్యాలెస్ సౌజన్యంతో పరిచాయ్ ఆర్ట్స్ ఫౌండేషన్ నిర్వహిస్తుందని ఫౌండర్ ట్రస్టీ జైవంత్ నాయుడు తెలిపారు. భారతీయ శాస్త్రీయ సంగీతం, గజల్, నృత్యం ద్వారా సాంప్రదాయాన్ని కాపాడటం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం మరియు భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రచారం చేయడం లక్ష్యంగా ఈ ఒక రోజు ఉత్సవాలు భారతదేశంలోని ప్రఖ్యాత కళాకారులచే నిర్వహిస్తున్నామని అన్నారు. ఏప్రిల్ 5న సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభమోతాయని, భారతదేశ ప్రముఖ కళాకారులూ న్యూఢిల్లీ నుండి పండిట్ రాజేంద్ర గంగాని (కథక్), భోపాల్ నుండి పండిట్ ఉమాకాంత్ మరియు అనంత్ గుండెచా (ధ్రుపద్) మరియు హైదరాబాద్ నుండి యువ సంచలనం జ్యోతి శర్మ (గజల్) ఈ ఉత్సవంలో ప్రదర్శనలు ఇస్తున్నారని వెల్లడించారు. సంగీతం, నృత్యం భారతీయ సంస్కృతిలో అంతర్భాగం గుర్తించి చౌమహల్లా ప్యాలెస్ యాజమాన్యం హైదరాబాద్ కళ ప్రియుల కోసం ఇకపై తరచుగా దాని ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణహించిందని అందులో భాగమే ఈ గజల్, నృత్య మరియు సంగీత ఉత్సవాలు అని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు ఏప్రిల్ 3 మరియు 4 తేదీలలో ప్యాలెస్ ప్రవేశ ద్వారం రిసెప్షన్ కౌంటర్ వద్ద ఉచిత ఆహ్వాన కార్డులను తీసుకొని రావాలని జైవంత్ నాయుడు చెప్పారు.

మంచినీటి సమస్యను పరిష్కరించాలని జలమండలి జిఎంకు వినతి

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ జల మండలి జిఎంకు వినతిపత్రం ఇస్తున్న బిఆర్ఎస్ నాయకులు

నార్సింగి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో మంచినీటి సమస్య తీవ్రరూపం దాల్చిందని, నీటి ఎద్దడిని తీర్చాలని కోరుతూ జల మండలి జిఎం, మేనేజర్లకు బుధవారం బిఆర్ఎస్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు బృందం వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లల్లో వేసుకున్న బోర్లు ఎండిపోయాయని, జల మండలి నుంచి రావాల్సిన నీరు సవ్యంగా సరఫరా చేయడం లేదని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ట్యాంకర్లను కొనలేక, కనీస అవసరానికి నీరు లేక అత్యధిక శాతం ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇచ్చి మంచినీటిని సరఫరా చేయిస్తే, ఈ సర్కారు నల్లాల్లో నీటిని కూడా సరఫరా చేయలేక చెతికిల పడిపోతుందన్నారు. వారానికి ఒకరోజు మంచినీటిని సరఫరా చేస్తే ప్రజలకు ఏ మూలకు సరిపోతాయని అధికారులను ప్రశ్నించామని తెలిపారు. ఏప్రిల్ మొదటి వారంలోనే పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే వచ్చే మే నెలలో ఎంత దారుణమైన పరిస్థితులు ఎదురవుతాయోనని ప్రజలు భయపడి పోతున్నారన్నారు. వెంటనే జల మండలి అధికారులు స్పందించి మంచినీటి సమస్యను పరిష్కరించాలని, రెండు రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేయించాలని, లేదంటే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని నాగరాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాముడు యాదవ్, వెంకటేష్, రవి కుమార్, సుధాకర్, శాంతి, ఆపండు, మురళీ, పెంటయ్య యాదవ్, వినోద్, మహేష్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయండి

- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- ప్రజాపాలన కాదు ప్రజలను హింసించే పాలన సాగుతుందన్న కార్తిక్‌రెడ్డి

బిజెఎంసి బిఆర్ఎస్ కార్య నిర్వాహక కార్యదర్శిగా గంగని రవి కుమార్‌ను నియమిస్తు, అభినందిస్తున్న మాజీ మంత్రి సబితారెడ్డి.

నార్సింగి, మార్చి 2 ప్రభాతవార్త : ప్రజల సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ నాయకులు ముందుండి పోరాటాలు చేయాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ నాయకురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కార్తిక్‌రెడ్డి నాయకత్వంలో బుధవారం బిజెఎంసి బిఆర్ఎస్ కార్య నిర్వాహక కార్యదర్శిగా గంగని రవి కుమార్‌ను నియమించి, అభినందించారు. ఈ సందర్భంగా సబితారెడ్డి, కార్తికెరెడ్డిలు మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీ కోసం పని చేసే వారికి పార్టీ ప్రత్యేక గుర్తింపునిస్తుందని, అన్ని విధాలుగా అండగా నిలబడుతుందన్నారు. ఇప్పుడు తెలంగాణలో నడుస్తుంది ప్రజాపాలన కాదని, ప్రజలను హింసించే పాలన అని ఆరోపించారు. నిరుపేదల ఇళ్లను, పక్షుల గూళ్లను వేటినీ వదులకుండా కూల్చడమే తమ పనిగా నేటి కాంగ్రెస్ సర్కారు ముందుకెళ్తుందన్నారు. ప్రకృతిని, ప్రజలను అవస్థల పాలు చేసే పాలకుడి పతనం త్వరలోనే ప్రారంభం అవుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుందన్నారు. పేదల ఇళ్లపై, పక్షుల గూళ్లపై "బుల్డోజర్లు" ఎక్కిస్తూ వాటిని ధ్వంసం చేస్తు రాక్షసానందం పొందుతున్నారన్నారు. సెంట్రల్ వర్సిటీ విద్యార్థులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పాలన చేతగాక భూములు అమ్మి జీతాలు ఇవ్వాలని సీఎం యోచించడం దుర్మార్గమైన చర్య అన్నారు. భూములు అమ్మవద్దని పోరాడుతున్న విద్యార్థులను, రాజకీయ నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేస్తూ ప్రజాస్వామ్యంను ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం చర్యల వల్లనే హైదరాబాద్‌తో పాటు తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందన్నారు. ఈ నెల 27.వ,తేదీన హనుమకొండ జిల్లాలో జరుగబోయే బిఆర్ఎస్ 25.వ,రజతోత్సవాలకు భారీ ఎత్తున మనమంతా తరళి వెళ్లి విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలనలో మంచినీటి ఇబ్బందులు లేకుండే అని, ఇప్పుడు మంచినీటి కోసం ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. మళ్లీ కేసీఆర్ పాలన తీసుకు వచ్చేందుకు రాష్ట్ర ప్రజలంతా ఎదిరి చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, రాముడు, రవీందర్‌రెడ్డి, వెంకటేష్, సుధాకర్, పాండు, శాంతి, మురళీ, పెంటయ్య, హరికృష్ణ, ఉదయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

'హంసధ్వని" సంగీత పరిశోధనా అంశాల శిక్షణా శిబిరం

'హంసధ్వని" సంగీత పరిశోధనా అంశాల శిక్షణా శిబిరం పోస్టర్‌ను ఆవిష్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: సుప్రసిద్ధ సాంస్కృతిక సంస్థ నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో "హంసధ్వని" సంగీత పరిశోధన అంశాల రూపకల్పన లో శిక్షణా శిబిరం ఈనెల 12వ తేదీనాడు నిర్వహింపబడుతుందని సమితి అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, సమన్వయకర్తలు నిష్టల సుధామాల, డాక్టర్ ఇందిరా హేమలు తెలియజేసారు. మంగళవారం చిక్కడపల్లిలోని సంస్థ కేంద్ర కార్యాలయంలో ఈ కార్యక్రమానికి చెందిన పోస్టర్ ను సమితి కార్యాలయంలో ప్రముఖ సంగీత విద్వాంసురాలు, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం సంగీత విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. పావని దుడ్డు, సమితి సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ శిబిరంలో సంగీత పరిశోధనా రంగంలో కొత్తగా అడుగుపెట్టిన విద్యార్థులు, అధ్యాపకులు, మరియు ఆసక్తిగల పరిశోధకులకు విశ్లేషణాత్మక ఆలోచన, సరైన శోధనా అంశాల ఎంపిక, పరిశోధనా విధానాలు, మరియు సమాచార సేకరణ విధానాలు వంటి అంశాలపై ప్రాముఖ్యతనిచ్చి వివరంగా అవగాహన కల్పించబడుతుందని డాక్టర్ ఇందిరా హేమ తెలిపారు. ఈ వర్క్‌షాప్‌ను డా. పావని దుడ్డు ఇంటరాక్టివ్ సెషన్‌గా నిర్వహిస్తారు. ఈ సెషన్‌లో పాల్గొనేవారు పరిశోధనా విషయ అభివృద్ధి ప్రక్రియను సవివరంగా అర్థం చేసుకోవడమే కాకుండా, ఆలోచనలు, సూత్రీకరణ, పరిశోధనా ప్రశ్నలు, లక్ష్యాలు, మరియు సాహితీ సమీక్షపై అవగాహన పొందడం, మరియు పరిశోధనా విషయం తుది రూపుదిద్దుకునే విధానాలను నేర్చుకోవచ్చు. శాస్త్రీయ పరిశోధనలో ప్రామాణికత, ప్రాముఖ్యత, మరియు వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడానికి ఇది మంచి అవకాశం. ఈ ఇంటరాక్టివ్ వర్క్‌షాప్ పరిశోధనా విషయాలను అభివృద్ధి చేయడానికి అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు రూపొందించబడిందని సుధామాల వివరించారు.

విఎస్‌టి ఎంప్లాయిస్ కోపరేటివ్ కన్స్యూమర్ సొసైటీ ఎన్నికల్లో సంజీవరెడ్డి ప్యానల్ విజయం

వి ఎస్ టి ఎంప్లాయిస్ కోపరేటివ్ కన్స్యూమర్ సొసైటీ ఎన్నికల్లో సంజీవరెడ్డి ప్యానల్ ఘనవిజయం

చిక్కడపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: వి ఎస్ టి ఎంప్లాయిస్ కోఆపరేటివ్ కన్స్యూమర్ సొసైటీ ఎన్నికల్లో ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు, జి సంజీవరెడ్డి ప్యానల్ ఘన విజయం సాధించింది. బుధవారం రాత్రి బాగ్ లింగంపల్లిలోని వి ఎస్ టి యూనియన్ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎన్నికలు జరిగాయి ఎన్నికలు జరిగాయి. ఈ సొసైటీలో 186 మంది ఓటర్లు ఉండగా పోలింగ్లో 173 మంది పాల్గొన్నట్లు ఎన్నికల అధికారి శివకుమార్ తెలిపారు. ఆ ఎన్నికల్లో పదిమంది డైరెక్టర్ల కోసం 24 పోటీ చేసినట్లు తెలిపారు. ఇందులో 9 మంది జనరల్ కోట డైరెక్టర్ ల కోసం 21 మంది ఒక ఎస్సీ డైరెక్టర్ కోసం ముగ్గురు పోటీ చేసినట్లు చెప్పారు. ఈ పోటీలో ఐఎన్టియుసి అధ్యక్షులు జి సంజీవరెడ్డి ప్యానల్, నాయిని నరసింహారెడ్డి ప్యానల్, బిజెపి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి ప్యానెల్ లో పోటీపడ్డాయి. అయితే ఈ పోటీల్లో జి సంజీవరెడ్డి సభ్యులు ఏకపక్షంగా పదిమంది గెలిచారు. ఎస్సీ కోటా నుంచి గౌరీ శంకర్, జనరల్ కోట నుంచి అభిషేక్, అజయ్ కుమార్, నవీన్ కుమార్, పాల్ సింగ్, రాజశేఖర్ రెడ్డి, రాహుల్, సత్యనారాయణ, శ్యాముకుట్టి, మహ్మద్ హబీబ్ షరీఫ్ లు గెలిచినట్లు ఎన్నికల అధికారి శివకుమార్ ప్రకటించారు. వీరిపదవి కాలం ఐదు సంవత్సరాల పాటు ఉంటుందని తెలిపారు. గెలుపొందిన డైరెక్టర్లు చైర్మన్ ఎన్నుకుంటారని ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికల అనంతరం సంజీవరెడ్డి ప్యానల్ నాయకులు కే రాజు ఎల్.డి పాల్ ఏఆర్ శ్రీనివాస్ యాదవ్ జి నాగేష్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విజోత్సవ వేడుకలు నిర్వహించారు. ఓట్లేసి గెలిపించిన కార్మికులకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు

మత ప్రదేశాలలో రాజకీయాలు చేయడం చట్టవిరుద్ధం

బోరబండ పోలీస్‌స్టేషన్ వద్ద సమావేశంలో మాట్లాడుతున్న మస్జీద్ ఈ ఇబ్రహీం గుల్షాని ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మహ్మద్ ఇస్తాక్ గుల్షాని.

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : బోరబండ సైట్ 3లోని మజీద్ ఏ ఇబ్రహీం గుల్షాని ట్రస్ట్‌పై కొందరు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజాలు లేవని తాము మొదటి నుంచి ట్రస్ట్‌ని సాపిగా కొనసాగిస్తుంటే కొందరు నమ్మక ద్రోహం చేశారని మహ్మద్ ఇస్తాకి గుల్షాని ఆవేదన వ్యక్తం చేశారు. మజీదులో కొందరు సమావేశం ఏర్పాటు చేసి తనపై చేసిన అసత్య ఆరోపణలను ఖండిస్తూ వారిపై బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మజీదుల్లో రాజకీయ అంశాలు రాజకీయ సమావేశాలు రాజకీయ నాయకుల గురించి మాట్లాడటం చట్టవిరుద్ధం అని ఈ పవిత్ర ప్రదేశంలో ప్రార్థనలు, నమాజులు, చేసుకోవాలని అన్నారు. రాజకీయ లబ్దికోసం ఈవిధంగా దిగజారడం సిగ్గుచేటు అని మహ్మద్ ఇస్తాకి గుల్షాని పేర్కొన్నారు. తమ తాతగారి ఇబ్రహీం గుల్షాని పేరుతో మజీదు నెలకొల్పడం జరిగిందని దానిలో ఫౌండర్ చైర్మన్‌గా తాత ఉండగా ఎగ్జుక్యూటివ్ చైర్మన్‌గా తాను కొనసాగుతున్నానని అయితే కొందరు బీఆర్ఎస్ నాయకులు మజీదు కమిటి సభ్యుల పేరుతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేపించుకునేందుకు సబ్‌రిజిష్టర్ ఆఫీసులో స్థానిక శాసన సభ్యుని ప్రొద్బలంతో వెళ్ళడం జరిగిందని ఆవిషయం తమకు తెలియగానే బబోరబండ పోలీస్‌స్టేషన్‌తో పాటు సబ్‌రిజిష్టర్‌కు కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన ట్రస్ట్ విషయంలో తమ వద్ద అన్ని ఆధారాలుఉన్నాయని పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి ఉగాది ప్రతిభా పురస్కారాల ప్రదానం

రాష్ట్రస్థాయి ఉగాధి ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేసిన దృశ్యం

చిక్కడపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: మానస ఆర్ట్ థియేటర్స్, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని గుండవరపు హన్మంతరావు కళావేదికలో విశ్వావసు నామసంవత్సర ఉగాది సందర్భంగా రాష్ట్రస్థాయి ఉగాధి ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రముఖ కవి, వక్త, కీర్తిపురస్కారగ్రహీత విపి.చందన్‌రావు హాజరై పురస్కారాలను ప్రదానం చేసి ప్రసంగించారు. సభకు నిర్వాహక సంస్థ అధ్యక్షుడు బండారుపల్లి రామచంద్రరావు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి, నిర్వాహక సంస్థ స్థాపక ప్రధాన కార్యదర్శి, ప్రముఖ కవి రఘుశ్రీ, ఉపాధ్యక్షురాలు డాక్టర్ లలితావాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉగాది పురస్కారాలను ఎన్ఆర్ఎస్ఎల్ఎన్.మూరినత, రచయితలు డాక్టర్ కె.సాంబమూర్తి, డాక్టర్ మేడిశెట్టి వెంకటేశ్వర్లు, చిత్రకారుడు బలవీర్, రచయిత్రి వై.శ్రీలక్ష్మి, చిత్రకారులు రాజేంద్రకుమార్ పొన్న, ఆర్టిస్ట్ నవకాంత్ కరిడే, మిస్టర్‌వరల్డ్ విజేత డాక్టర్ ఐశ్వర్య పాతపాటి, విద్యావేత్త డాక్టర్ చీదెళ్ళ సీతాలక్ష్మి, కార్టూనిస్ట్ జిఎస్ఆర్‌లకు పురస్కారాలను అందించి గౌరవించారు.

యువ వికాసం పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి : డిసి

అత్తాపూర్ ఏప్రిల్ 2 ,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం అమలు యువ వికాసం పథకాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిసి రవి కుమార్ పేర్కొన్నారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో డిసిఓ స్వాతి పలువురి నుండి యువవికాసం దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా డిసి రవి కుమార్ మాట్లాడుతూ....సర్కిల్ పరిధిలో 5 ప్రజాపాలన సేవ కేంద్రాలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 : 30 నుండి సాయంత్రం 4 : 30 వరకు అన్ని రోజులో దరఖాస్తులు తీసుకోన్నుట్లు తెలిపారు. కావున సర్కిల్ యువత ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్ పునాది వేసుకోవాలని సూచించారు.

ఏఐఐఎమ్ఎస్‌లో ప్రతిభ కనబరిచిన చిన్నారులు.

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : వెంగళరావు నగర్‌లోని శ్రీనిధి విశ్వభారతి స్వీట్ ఏంజల్ స్కూల్‌లో 17వ ఏఐఐఎమ్ఎస్ (ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మాత్స్ సైన్స)టాలెంట్ ఎక్జామ్ నిర్వహించారు. అందులో మొదటి ర్యాంకులో చిన్నారులు సాధించారు. బి.విద్యా కార్తిక్ 9వతరగతి, డి.చతూర్ 3వతరగతి, కె.మోక్షిత 4వతరగతిలో ర్యాంకులు సాధించారు. సందర్భంగా సంస్థ చైర్మన్ లక్ష్మన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే చదువులో ప్రతిభ కనబరచడంలో దృష్టి సారించాలన్నారు.

ట్రస్ట్ పేరుతో అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకోం

బోరబండ సైట్ 3 జామ మజీద్ ఇబ్రహీం గుల్షానిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ సయ్యద్ ముఖరమ్.

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : రంజాన్ పండుగ సందర్భంగా ఇటీవల ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయగా అపుడు రిజిస్ట్రేషన్ పత్రాలతో జామ మజీదు ఇబ్రహీం గుల్షాని ట్రస్ట్ చైర్మన్ పేరుతో అధికారులను తప్పుదోవ పట్టించి నిధులు మంజూరు కాకుండా ఎమ్‌డి ఇస్తాక్ గుల్షాని అడ్డుకున్నారని సయ్యద్ ముఖరం పేర్కొన్నారు. అతనికి ఈ ట్రస్ట్ ఎలాంటి సంబందం లేకున్న తప్పు రిజిస్ట్రేషన్‌లతో మజీదు పేరు కరాబు చేసేలా వ్యవహరిస్తున్నాడని అతనిపై గతంలోనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ కూడా నమోదు అయిందన్నారు. ఈ మజీదు 1990లో ఏర్పాటుచేయడం జరిగిందని దాదాపు రెండు వేల గజాల స్థలంలో ఏర్పాటుచేయగా అప్పటి ఎమ్మెల్యే పి.జనార్దన్‌రెడ్డి నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే మాగంటిగోపినాథ్ వరకు మజీదులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. తమ మజీదులో జరిగే అభివృద్ధిలను అడ్డుకునే ప్రయత్నంచేస్తే ఊరుకునేది లేదంటూ హెచ్చరించారు. మజీదు కమిటికి సంబందించిన లెక్కలను సమర్పించాలని డిమాండ్ చేశారు. చైర్మన్ అని చెప్పుకునే ఎమ్‌డి ఇస్తాక్ గుల్షానిపై బోరబండ పిఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు కె యస్ మహబూబ్ భాషా, ఉపాధ్యక్షులు మహ్మద్ హాజీ, సెక్రటరీ సయ్యద్ యూసుఫ్, జాయింట్ సెక్రటరీ సయ్యద్ మన్నన్, కోశాదికారి మహ్మద్ గౌస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మహ్మద్ మోయిన్ ఖాన్, అంజద్ ఆలీ, అబు సలీం, ఎమ్‌డి సద్దాం, ఎమ్‌డిహజాద్, సర్వర్, ముజాహేద్, తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల పట్ల పక్షపాత వైఖరి విడనాడాలి

- స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్

చిక్కడపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ల పట్ల పక్షపాత వైఖరి విడనాడాలని అన్నారు. జనవరి నెలలో ఇవ్వాల్సిన ఒక విడత కరువు భత్యం ఆలస్యంగానైనా ప్రకటించిందే కదా అని సంతోషించాలా లేక ఇక మీకు నూతన వేతన సవరణ సంఘం సిఫారసులు వర్తించవని కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ వ్యతిరేక వైఖరి పట్ల వ్యవహరించిన తీరు పట్ల స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్, తెలంగాణా అధ్యక్షుడు ఏ. రాజేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి ఎం.వి. నర్సింగ్ రావు, ఉపాధ్యక్షుడు వి. రామనోహర్, ఆర్థిక కార్యదర్శి బి. నర్సయ్య తీవ్రంగా విమర్శించారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలో విలేకరులతో మాట్లాడారు. 1-1-2026 కంటే ముందు పదవీ విరమణ పొందిన పెన్షనర్లు తర్వాత రిటైర్ కాబోతున్న పింఛనుదారులు వేరు వేదని కృత్రిమ వర్గీకరణ చెయ్యడం ఇదివరకే చాలా సందర్భాలలో భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులకు విరుద్ధమని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టారు. పి.ఆర్.సి. సూచించబోయే ప్రయోజనాలు ఎప్పటి నుండి అమలు చెయ్యాలో, ఎవరికి అమలు చెయ్యాలో నిర్ణయించే అధికారం పూర్తిగా ప్రభుత్వానిదేనని పేర్కొనడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని ప్రభుత్వ నిర్ణయాన్ని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల ప్రయోజనాలకు హాని కలిగించే ఈ చట్టానికి తెలంగాణా ప్రభుత్వం తన అసమ్మతిని తెలియజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

దూద్‌బౌలిలో వైభవంగా శ్రీ రామ నవమి మహోత్సవాలు

చార్మినార్,ఏప్రిల్ 2 ప్రభాతవార్త : పాతబస్తీ దూద్‌బౌలి ఉందాబజార్‌లోని వాసవి భవన్‌లో ఈ నెల 6వ తేదీన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని వాసవి భవనం అధ్యక్షులు దోరేటి ఆనంద్ గుప్త తెలిపారు. శ్రీ రామ నవమి సదర్భంగా ఆదివారం ఉదయం 9.గంటల 45 నిమిషాలకు వాసవి భవనంలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని జరుపుతున్నామని ,సాయంత్రం 6 గంటలకు వాసవి భవనం నుంచి శ్రీ సీతారాముల వారి ఊరేగింపు ప్రారంభమై పలు ప్రాంతాలలో కొనసాగిన అనంతరం తిరిగి మందిరానికి చేరుకుంటుందని ఆయన తెలియజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆనంద్ గుప్త విజ్ఞప్తి చేశారు.

సెంట్రల్ జోన్ డిసిపిని కలిసిన శాంతి సంక్షేమ సంఘం ప్రతినిధులు

సెంట్రల్ జోన్ డిసిపి కె.శిల్పవల్లిని కలిసిన సెంట్రల్ జోన్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటి ప్రతినిధులు

**చార్మినార్,



సన్న బియ్యం పంపిణీ చేస్తున్న పూజల హరికృష్ణ

పేదల సంక్షేమమే సిఎం ధ్యేయం

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణ

సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 2,ప్రభాతవార్త : సిఎం రేవంత్‌రెడ్డి ఏ భోజనం తింటున్నారో ప్రజలు అదే భోజనం తినాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ సర్కారు ఉచితంగా సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టిందని ఆ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ అన్నారు. సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని బుస్సాపూర్, చింతమడక,నారాయణరావుపేట మండల కేంద్రం తోపాటు కోదండరావుపల్లి, సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 11,12వ వార్డులో బుధవారం రేషన్ దుకాణాలలో కాంగ్రెస్ పార్టీ నాయకు లతో కలిసి లబ్దిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ చేసి మాట్లాడారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ సర్కారు ధ్యేయమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మంద పాండు, సాంబమూర్తి, అంజిరెడ్డి, రామచంద్రం, రాజి రెడ్డి, రాజ్‌మహ్మద్, అనిల్‌రెడ్డి, ఎల్లయ్య, రమేష్, మల్లారెడ్డి, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

అక్కన్నపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య అన్నారు. బుధవారం మండలంలోని జనగామ, అంతకపేట, గొల్లకుంట, కేశనాయక్ తండా, రామవరం గ్రామాల్లో గ్రామీణ అభివృద్ధి సంస్థ సెర్ఫ్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కష్ట పడి పండించిన పంటలు దళారులకు అమ్మి నష్టపోవద్దనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ద్వార ఈ కొనుగోళు కేంద్రాలు ప్రారంభించినట్లు వివరించారు.కార్యక్రమంలో ఎంపిడివో జయంరాం, మండల వ్యవసాయశాఖ అధికారి సుల్తానాబేగం, ఎంపివో మోహన్, ఏపిఎం శ్రీనివాస్, ఏఈవో, తదితరులు పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ

సన్నబియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

రాయపోల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : పేదల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని అమలు చేస్తుందని రాయపోల్ మండల ప్రత్యేక అధికారి గజ్వేల్ డివిజన్ ఏడిఏ బాబునాయక్ అన్నారు.బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమాన్ని ఆయన మండల తహసీల్దార్ శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేషన్ కార్డు కలిగిన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం సన్నబియ్యం పంపిణి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ భానుప్రకాష్, నాయకులు కిష్టారెడ్డి, రేషన్ డీలర్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు

ఎన్నికల హామీలను అమలు చేయాలి

హుస్నాబాద్ కళాకారుల అధ్యక్షులు తాడూరి సురేష్

అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న కళాకారులు

హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా సాంస్కృతిక సారథిలో ఉద్యోగాల ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేయాలని హుస్నాబాద్ కళాకారుల అధ్యక్షులు తాడూరి సురేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో హుస్నాబాద్ ప్రాంత ఉద్యమ నిరుద్యోగ కళాకారుల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వారికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో గత ప్రభుత్వం తమకు ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమ సమస్యలను పరిష్కరిస్తామని మేనిఫెస్టోలో పెట్టి సంవత్సరం దాటినా ఇప్పటి వరకు చేయకపోవడాన్ని ఖండించారు. ఇప్పటికైనా వారికి ఇచ్చిన హామీని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో కళాకారుల ఉపాధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి రవిందర్, కళాకారులు ఉన్నారు.

భవన నిర్మాణ కార్మిక మహాసభను జయప్రదం చేద్దాం

కొమురవెల్లి, ఏప్రిల్ 2,ప్రభాతవార్త : భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 3న సిద్దిపేటలోని శ్రామికభవన్‌లో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేద్దామని టిఎస్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(ఏఐటియూసి) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. బుధవారం కొమురవెల్లి, ఐనాపూర్, రాంసాగర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం కొమురవెల్లిలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణ గుర్తింపు కార్డు కలిగిన ప్రతి కార్మికుల పిల్లల వివాహానికి ప్రస్తుతం ఇస్తున్న రూ.30 వేలు కాకుండా కళ్యాణ లక్ష్మీ మాదిరిగా రూ. లక్ష, సహజ మరణానికి రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏఐటియూసి నాయకులు కుడిక్యాల బాలమోహన్, ఈరి భూమయ్య, మల్లం అంజయ్య, బాలరాజు, కొమ్ము కనకయ్య, గజ్జల సురేందర్, కొంక ఎల్లయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎఐటియుసి నేతలు

అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో మెదక్ నెంబర్ వన్

మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

రామాయంపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో మెదక్ నియోజకవర్గం అగ్రగామిగా నిలుస్తుందని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. బుధవారం రామాయంపేట మండలంలో ఎమ్మెల్యే పర్యటించారు. దామరచెరువు గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని పలువార్డుల్లో సుమారు రూ.14.50 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయంపేట పట్టణ, మండల అభివృద్ధికి 30 కోట్ల రూపాయలు నిధులు వెచ్చించడం జరిగిందని, పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించినట్లు చెప్పారు. ఈరోజు ప్రత్యేకంగా 14 కోట్ల 50 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రజాప్రభుత్వం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందే విధంగా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. రామాయంపేట పట్టణంలో పది సంవత్సరాల్లో చేయని అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం కాలంలోనే ఎంతో అభివృద్ధి జరిగినట్లు ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీ వార్డులలో సన్నబియ్యం పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తూనే ప్రభుత్వ ఉద్యోగ నియమాలు చేపట్టామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ పథకాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ పథకం అమలుతో నిరుపేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే పట్టణంలోని మల్లెచెరువు ఆర్సీసీ బీమ్స్ స్థంభాలు ఏర్పాటు చేసి, మెష్ ఫెన్సింగ్‌కు, అలాగే ప్రభుత్వ దవాఖానా నుండి వెంకటేశ్వర కాలనీ, డబుల్ బెడ్‌రూమ్‌కాలనీ వరకు నిర్మాణానికి శంకుస్థాపన, మూడో వార్డులో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. అనంతరం కార్యక్రమంలో లబ్దిదారులకు సీఎంఆర్ చెక్కులు అందజేశారు. అలాగే కళ్యాణలక్ష్మి పథకం కింద మహిళలకు చెక్కులను అందించారు. కార్యక్రమంలో రామాయంపేట తహశీల్దార్ రజిని, డిఎం సివిల్ సప్లై సురేష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సరాపు యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌదరి సుప్రభాతరావు, వై. రమేష్‌రెడ్డి, పార్టీ నాయకులు దేమె యాదగిరి, గజవాడ నాగ రాజు, చిలుక గంగాధర్, సుందర్‌సింగ్, ఎనిశెట్టి అశోక్, అల్లాడి వెంకటి, బైరం కుమార్, చింతల యాదగిరి, అనిల్‌కుమార్, దేవుని రాజుతో పాటు సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేరళ స్కూల్ విద్యార్థికి నవోదయలో సీటు

హుస్నాబాద్ టౌన్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 5వ తరగతి విద్యార్థి గోరంటాల హర్షవర్ధన్ ఆరవ తరగతి ప్రవేశానికి నవోదయలో సీటు సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుర్ర రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా నవోదయ విద్యాలయంలో సీటు సాధించిన విద్యార్థి హర్షవర్ధన్‌ను బుధవారం రోజున పాఠశాలలో ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం మాట్లాడుతూ నవోదయ పాఠశాలలో ప్రవేశ పరీక్ష జనవరి 18వ తేదీన జరగగా ఇటీవల విడుదలైన ఫలితాలలో విద్యార్థి సీటు సీధించడం సంతోషంగా ఉందన్నారు.విద్యార్థిని అభినందించినవారిలో పాఠశాల కరస్పాండెంట్ అల్లి శైలేందర్ అధ్యాపకులు ఉన్నారు.

ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ అడ్మిషన్ తీసుకొండి...

నిజాంపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : రామాయంపేట పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ అడ్మిషన్ పొందాలని కళాశాల అధ్యాపకులు రమేష్ కోరారు. బుధవారం నాడు నిజాంపేట మండలలోని చల్మెడ గ్రామంలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులతో ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ మేరకు ప్రభుత్వ కళాశాలలో ఉన్న వసతులను విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతఊ ప్రభుత్వం కళాశాలలో అనుభవం గల అధ్యాపకులతో ఉచిత విద్యాబోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, బస్‌పాస్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, లక్షలాది రూపాయలు చెల్లించి ప్రైవేటు కళాశాలలో చేరవద్దని ప్రభుత్వ కళాశాల ఫలితాలను ఆయన విద్యార్థులకు తెలియజేశారు.

రాజ్యాంగాన్ని రక్షించాలని కాంగ్రెస్ ర్యాలీ

-ర్యాలీలో పాల్గొన్న చైర్మన్, మాజీ మంత్రి

జహీరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: భారత రాజ్యాంగాన్ని రక్షించాలని కోరుతూ మాజీ మంత్రి,నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో టిఎస్ ఐఐసి చైర్మన్, డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మిల జగ్గారెడ్డి సెట్విన్ కార్పోరేషన్ చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డి, టిపిసిసి సభ్యులు ధనలక్ష్మిలు పాల్గొన్నారు. పట్టణంలోని అతిథి గృహం నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి బస్టాండ్ మీదుగా ఘర్ దాబా వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో అమిత్‌షా అహంకారపూరిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. ఓటు హక్కు కల్పించిన సమానత్వాన్ని కల్పించిన అంబేద్కర్ దేవుడు అన్నారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని బిజెపికి పరిపాలించే నైతిక హక్కు లేదన్నారు. రాష్ట్రానికి బిజెపి ఎంపిల వల్ల ఒకిగింది శూన్యమన్నారు. కాంగ్రెస్ శ్రేణులు సంవిధాన్ నినాదాన్ని ఉద్యమంగా గ్రామ గ్రామానికి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండలాల పార్టీ అధ్యక్షులు పి నరసింహారెడ్డి, పి రామలింగారెడ్డి, హన్మంత్‌రావు పాటిల్, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, సిడిసి చైర్మన్ మోబిన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హర్షద్‌అలీ, సామేల్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆస్మా, నాయకులు ఉగ్గెల్లి రాములు ముర్జల్, గౌస్‌బాయి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్‌గౌడ్, ఐన్జియుసిఎస్ జిల్లా అధ్యక్షులు రాజ్‌కుమార్, ముర్జల్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించాలని ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ ప్రముఖులు

దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

హెచ్‌సియు భూముల వేలం పాటను ఆపాలి

కొమురవెల్లి, ఏప్రిల్ 2,ప్రభాతవార్త : హెచ్‌సియు భూముల వేలం పాటలను ఆపాలని..పోలీసులు అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తాడూరి రవీందర్ మాట్లాడుతూ సిపిఎం నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. గచ్చిబౌలిలలోని 400 ఎకరాల యూనివర్శిటీ భూములను వేలం పాట వేయకుండా తక్షణమే అపి విశ్వవిద్యాలయానికి అప్పగించాలన్నారు. భూమిలోకి కార్పోరేట్ శక్తులు ప్రవేశిస్తే పర్యావరణం దెబ్బతిని జీవ వైవిధ్యం నాశనం అవుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా అరెస్టు చేసిన సిపిఎం నాయకులను వెంటనే విడుదల చేయాలని విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని లేని యెడల ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం, ఎస్ఎఫ్ఐ నాయకులు కృష్ణారెడ్డి, సాయిలు, మల్లేశం, యాదయ్య, రాజు, మల్లేశం, నరేష్, భరత్‌కుమార్, లెనిన్ రాజ్, చందు, సాయి,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

కొమురవెల్లి, ఏప్రిల్ 2,ప్రభాతవార్త : విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకొని తల్లిదండ్రులకు, గురువులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకరావాలని ఎస్ఐ రాజు అన్నారు. మండల కేంద్రంలోని కొమురవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సైబర్ జాగృతిక దివాస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏవైనా అనివార్య కారణాలతో మార్కులు తక్కువగా వచ్చిన ఫెయిల్ అయిన మనోధైర్యంతో ఉండాలని క్షణికావేశంతో ఆత్మహత్యలకు పాల్పడొద్దన్నారు. సునిత విలియమ్స్‌ను ఆదర్శంగా తీసుకొని కొత్త, కొత్త పథకాలకు వ్యూహాలు నిర్మించాలన్నారు. సునిత విలియమ్స్ తిరిగి వచ్చిన శుభ సందర్భంగా పదో తరగతి పరీక్ష రాసిన విద్యార్థులకు భోజనం సౌకర్యం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంఈవో రమేష్, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థిక పరమైన పనులకు స్వస్తి పలుకుతాం

-ఎంపిడిఓకు పంచాయితీ కార్యదర్శుల వినతి

కంగ్టి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: నిధుల కొరత మూలంగా ఏప్రిల్ 1వ తారీఖు నుంచి ఆర్థిక పరమైన పనులకు స్వస్తి పలుకుతూ ఆర్థిక భారం లేని పనులు చేస్తామని పంచాయితీ కార్యదర్శులు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంఓలని 33 గ్రామ పంచాయితీల కార్యదర్శులు ఎంపిడిఓకు వినతి పత్రం అందచేశారు.

ఈ సందర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ వేసతి కాలం ప్రారంభమైనందున నీటి ఎద్దడి నెలకొంటోందని, నిధులేమితో ఆర్థిక పరమైన పనులు చేయలేమని వారు పేర్కొన్నారు. జిల్లా ఉన్నతాధికారులకు విషయాన్ని వివరించాలని కార్యదర్శులకు ఎంపిడిఓతో వినతి చేశారు. 50వేల నుంఇ 2 లక్షల రూపాయల వరకు ఖర్చు చేశామని, చేసిన పనులకు బిల్లులు రానందున ప్రతి పంచాయితీ కార్యదర్శి ఆర్థికంగా ఇబ్బందుల్లో కూరుకుపోయి ఉన్నామని ఆందోళన వ్యక్తం చేశారు. బిల్లులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓకు వినతి చేశారు.

పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ తదితరులు

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలను కొనసాగిద్దాం

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలను కొనసాగిద్దామని మున్సిపల్ చైర్మన్ మంజుల అన్నారు. జిల్లా కేంద్రంలోని పాపన్నగౌడ్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె బాలకిషన్‌గౌడ్ ఆధ్వర్యంలో 315 వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాపన్నగౌడ్ వర్ధంతిని అధికారికంగా నిర్వహించకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, కౌన్సిలర్లు సాయి. వినోద్‌గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె లాల్, నాయకులు శ్రీనివాస్, సునీల్, సత్యంగౌడ్, నారాయణ, గుండు శ్రీను, బాలరాజు, రాజు, మల్లేశం, అనిల్, నర్సింలు, రాజేశం, హరి, ప్రకాష్ పాల్గొన్నారు.

సర్వార్ సర్వాయి పాపన్నగౌడ్‌కు ఘన నివాళులు

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 315 వర్ధంతి సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపన్నగౌడ్ ఆశయ సాధనకు యువత ముందుకు సాగాలన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పాపన్నగౌడ్ అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్, అంజయ్య, బిక్షపతి, సాంబమూర్తి, లక్ష్మీ, రజిని, రాజిరెడ్డి,రాకేష్ యాదవ్, అనిల్‌రెడ్డి, బాలయ్య, సందీప్, యాదగిరి, వహీద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లిలో...

సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళు లర్పిస్తున్న దృశ్యం

కొమురవెల్లి, ఏప్రిల్ 2,ప్రభాతవార్త : మండల కేంద్రంలోని నూతన గౌడ కమిటీ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 315 వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తాళ్లపల్లి రాజుగౌడ్ మాట్లాడుతూ పాపన్న ఆశయాలు కొనసాగిస్తూ గౌడ కులస్తులు ఐకమత్యంతో ముందుకుసాగాలన్నారు. కార్యక్రమంలో నూతన గౌడ కమిటీ ప్రతినిధులు బత్తిని యాదగిరిగౌడ్, దొడ్ల విష్ణు మూర్తిగౌడ్, ముత్యం పరుశురాములుగౌడ్, శివలింగు రమేష్‌గౌడ్, బత్తిని నర్సింలుగౌడ్, స్వామిగౌడ్, వెంకట్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, నర్సింలుగౌడ్, కరుణాకర్‌గౌడ్, నర్సింలుగౌడ్, వెంకటేష్‌గౌడ్, బాలనర్సుగౌడ్, శేఖర్‌గౌడ్, చంద్రగౌడ్,స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేటలో...

నిజాంపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో బుధవారం గౌడ కులస్తుల ఆధ్వర్యంలో సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన వాదంతో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానీయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బజార్ సిద్దగౌడ్, బాలరాజుగౌడ్, చిన్న అంజాగౌడ్, బాలగౌడ్, కొండగౌడ్, రంజిత్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, నవీన్‌గౌడ్, రాజుగౌడ్, చంద్రకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మెడ విరుపు తెగులుపై అవగాహన

కొల్చారం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: మండల పరిధిలోని రంగంపేటలో వరి పొలాలను వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు వరిలో మెడ విరుపు తెగులు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. పైరుపై తెగులు లక్షణాలు గమనించిన వెంటనే ఐసోప్రోథయోలేన్ 1.5 మి.లీ లేదా కాసుగామైసిన్ 2.5 మి.లీ లీటర్ నీటికి చొప్పున కలుపుకొని 10-15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలన్నారు. తెగులు ఉధృతి ఎక్కువైనప్పుడు, నెలకొన్న వాతావరణ పరిస్థితులను బట్టి పికోక్సి స్ట్రాబిన్ + ట్రైసైక్లోజోల్ 2 మి.లీ లేదా పికోక్సిస్ట్రోబిన్ + ప్రొపికొనజోల్ 1 మి.లీ లీటరు నీటికి చొప్పున కలుపుకొని ఫిచికారి చేసుకోవాని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేత

రాయపోల్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త : ఇటీవల అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న రాయపోల్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ షాదుల్లా, అలాగే తిమ్మక్కపల్లి గ్రామానికి చెందిన అబ్దుల్లా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ ఫారుక్‌హుస్సేన్ బుధవారం బాధిత కుటుంబాలను పరామర్శించి నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మండల కోఆప్షన్ సభ్యులు పర్వేజ్ హైమాద్, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, నాయకులు చింతకింది మంజూర్,ఇప్ప దయాకర్ తదితరులు పాల్గొన్నారు

దేశంలో ఎక్కడా లేనివిధంగా ఉచిత సన్న బియ్యం అందిస్తున్న కాంగ్రెస్ సర్కార్

చిన్నకోడూరు, ఏప్రిల్ 2,ప్రభాతవార్త : తెల్లరేషన్ కార్డులో పేరుఉన్న ప్రతివ్యక్తి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని డిసిసి ఎస్సీ సెల్ నాయకులు మిట్టపల్లి కనకరాజు, ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకటేష్, వాసరి మల్లేశం అన్నారు. చిన్నకోడూరులో బుధవారం ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు బియ్యం అందజేసి వారు మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు రాష్ట్రంలో పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గణేష్,రేషన్ డీలరు యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం

తెల్ల రేషన్‌కార్డు ఉన్న పేదల కడుపు నింపేందుకే ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బంక చిరంజీవి యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రేషన్ దుకాణంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న ఉచిత సన్న బియ్యం పంపిణీ నిర్ణయం అద్భుతమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మిట్టపల్లి మహేష్, కోనేటీ కర్ణాకర్, జేరిపోతుల బాబు, మల్యాల శ్రీను, జేరిపోతుల రాజేందర్,గౌరబోయిన స్వామి, ఎండి. సలీం, కొలను గణేష్, రాజు, పరకపల్లి ఆశోక్, రాజయ్య, యాదగిరి, రేష్ డీలర్లు యూసుఫ్, చంద్రయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని ఇబ్రహీంనగర్‌లో ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్ ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పంతం శ్రీనివాస్, యాదగిరి, డీలర్ సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నంగునూరులో...

నంగునూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు సరైన న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రంగు అశోక్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో ఆర్ఐ లింగ మూర్తితో కలిసి సన్న బియ్యం పంపిణీ చేశారు. కాంగ్రెస్‌సర్కారు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను దశలవారీగా అమలు చేస్తుందన్నారు. రేషన్‌షాపుల ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజేంద

పులుమామిడిలో వైభవంగా సీతారాముల కళ్యాణం

నవాబుపేట, మార్చి 2, ప్రభాతవార్త:

పెళ్ళిపీటలపై ఆశీనులైన సీతారాములు

మండలపరిధిలోని పులుమామిడిలో శ్రీరాముని ఆలయ తొమ్మిదవ వార్షికోత్సవాలను మంగళవారం గీతాపారాయణము, తీర్థప్రసాదవితరణ, బుధవారం స్వస్తి పుణ్యాహవచనము, దేవాతార్చన, హోమము, హారతి, బ్రాహ్మణులచే ఆశీర్వచనములు, తీర్థప్రసాదము, సీతారాముల కళ్యాణాన్ని వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కన్నులపండుగగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు భక్తులు అధికసంఖ్యలోవచ్చి ప్రత్యేకపూజలు చేశారు. నవాబుపేట, లింగంపల్లి, ఎల్లకొండ, గంగ్యాడ, పూలపల్లి, నారేగూడ, చించల్‌పేట, పీరంపల్లి, పులుమామిడి, వట్టిమీనపల్లి, కేశవపల్లి, ఆర్కతల, దాతాపూర్, బాల్‌రెడ్డిగూడెం, నాగిరెడ్డిపల్లి. తిమ్మారెడ్డిపల్లి, ఎత్రాజ్‌పల్లి తదితర గ్రామాల భజన మండలులు భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పంచమపీఠాధిపతి వెంకటదాసు, పురోహితుడు కోషి కళ్యాణ్‌రావు, మాజీజడ్పిటిసి మానిక్‌రెడ్డి,సర్పంచ్‌లు పద్మమ్మ,వెంకటయ్య, భీంరెడ్డి,విమలరంగారెడ్డి, మాజీ ఎంపిటిసిలు తేజశ్వనిక్రిష్ణరెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

విధినిర్వహణలో నిర్లక్ష్యంవహిస్తే శాఖాపరమైనచర్యలు తప్పవని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం జిల్లెడుచౌదరిగూడ మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలని తెలిపారు. వారి నుంచి వచ్చిన వినతులను పరిష్కరించాలని అన్నారు. గ్రామాలలో ఇదివరకు నాటిన మొక్కలకు నీరు అందించాలని పేర్కొన్నారు. అలాగే నర్సరీలలో పెంచుతున్న మొక్కలకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం నీరు పట్టాలని తెలిపారు. ప్రతిగ్రామంలో ఉపాధిహామీ పనులు చేపట్టాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏపిఓ నర్సింగరావు, ఈసి లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఉత్సవాలకు జైభీమ్ యూత్ సమావేశం

యాచారం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

యాచారం మండలపరిధిలోని నందివనపర్తిగ్రామంలో జైభీమ్ ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌జయంతి ఉత్సవాలు ఘనంగానిర్వహించినట్లు అధ్యక్షులు మరాటి వివేక్ తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనకోసం ఆయన వారసులను చైతన్యపరుస్తూ వారి అభివృద్ధికోసం యూత్ ఆధ్వర్యంలో విజ్ఞానసభ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమానికి వక్తలను ఆహ్వానిస్తూ సమాజంలో పేదరిక నిర్మూలన, విద్య, ఉద్యోగ నైపుణ్యం ఉన్నతచదువులపై అవగాహనకల్పిస్తూ, సమసమాజ నిర్మాణం కోసం బహుజనులు ముందుకు రావాలని పిలునిచ్చారు. జైభీమ్ యూత్ కార్యవర్గ సభ్యులు పెద్దలు చిన్నలు బంధుమిత్రులందరికీ, సహకరిస్తున్న వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నిర్లక్ష్యం చేసిన వ్యక్తులను తొలగించాలి

జిల్లేడు చౌదరిగూడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

తమవిధులలో నిర్లక్ష్యంవహించి విద్యార్థులు అస్వస్థతకు గురయ్యేవిధంగా వ్యవహరించిన అధికారులు, ఉపాధ్యాయులను వెంటనే తొలగించాలని పెద్దఎల్కిచర్ల మాజిసర్పంచ్ కమ్మరి భూపాలచారి బుధవారం ఒకప్రకటనలో డిమాండ్‌చేశారు. కొందుర్గుమండలంలోని కస్తూర్బాపాఠశాలలో ఎలుకలు విద్యార్థులను కరవడానికి కారకులైనవారిని వెంటనే విధులనుండి తొలగించాలని అన్నారు. ఈవిషయంపై ప్రిన్సిపాల్ నిరక్ష్యంగా సమాధానం చెప్పడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. విద్యార్థులు పండగకు వెళ్లి భక్షాలు తేవడంవల్లనే ఇలాజరిగిందని చెప్పడం సరికాదని అన్నారు. ఏ ఇతరపదార్థాలు పాఠశాలలోకి తేకుండా చూడాల్సిన బాధ్యత ఎవరిదని ఆయన ప్రశ్నించారు. ఏది ఏమైనా బాధ్యులైన వారిని వెంటనే విధుల్లో నుంచి తొలగించాలని ఆయన అన్నారు.

ప్రజాపాలనలో ఇచ్చినమాట తప్పేదిలేదు

-కనకమామిడిలో సన్నబియ్యం పంపిణీ

మొయినాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

కాంగ్రెస్‌ప్రభుత్వం అంటేనే పేదలపక్షపాతి. సామన్యాలనుసైతం ఉన్నతులుగా చేయాలన్నది కాంగ్రెస్‌పార్టీ ప్రధానలక్ష్యమని, కాంగ్రెస్ ప్రజాపాలనలో ఇచ్చినమాట తప్పేదిలేదు. ఎన్నికల్లో ఇచ్చినహామీల్లో ఆరు గ్యారంటీల్లో మరొకటి రాష్ట్రంలో ఉన్న ప్రతిపేదవాడికి సన్నబియ్యం తినేలా, నిరుపేదలు ఆత్మగౌరవంగా ఉండే గొప్పపథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు సర్ధానగర్ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ బాలక్రిష్ణరెడ్డి అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన పథకం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల ఉపాధ్యక్షుడు మర్రి రవిందర్‌రెడ్డి, మాజిసర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, ఇందిరమ్మకమిటీ సభ్యుడు ఆలూరి రాములు, డీలర్ అనంతరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, మండల యూత్‌కాంగ్రెస్ వైస్‌ప్రసిడెంట్ మర్రి వంశీధర్‌రెడ్డి, గాజుల లడ్డు, పట్లోళ్ల రాము, గోవింద్, సుధాకర్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, రావిచెట్టు గణేష్, రవి, ఈరాన్ రాజు, మల్లేష్, అంతిరెడ్డి, జుంజూర్ శ్రీను, ఆలూర్ మల్లేష్, శ్రీకాంత్‌రెడ్డి, పామేన హరేందర్, దూడెం యాదయ్య, సందీప్, గొండ్ల రాఘవేందర్ రేషన్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

సీలింగ్ ఫ్యాన్ బహూకరణ

నందిగామ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

నందిగామమండలం చేగూరుగ్రామంలోని అంగన్‌వాడీకేంద్రం2కు మంగళవారం స్థానిక కాంగ్రెస్‌నాయకులు, సామాజికవేత్త మంకాల శ్రీశైలం సీలింగ్ ఫ్యాన్ బహూకరించారు. మండుతున్న ఎండలకు చిన్నారి బాలబాలికలకు వేసవితాపంనుండి ఉపషమనంపొందేందుకు సీలింగ్‌ఫ్యాన్ బహూకరించిన మంకాల శ్రీశైలంను గ్రామస్థులు అభినందించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీకేంద్రం2 టీచర్ శివలీల, మంజుల కాంగ్రెస్ యువనాయకుడు ఆవుల శివ, గునుగుర్తి రాజశేఖర్, కావలి భీమయ్య, ఎర్రోళ్ల ప్రవీణ్, మంగలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ

షాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఉచిత సన్నబియ్యం పంపిణీకార్యక్రమం మండలంలో కొనసాగుతుంది. ఈసందర్భంగా తిర్మలాపూర్, కొమరబండ, నాగర్‌గూడ, పెదవేడుగ్రామాలలో అధికారులు సన్నబియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో సర్దార్‌నగర్ మార్కెట్‌కమిటీ ఛైర్మెన్ పిసరి సురేందర్‌రెడ్డి, డైరెక్టర్లు శ్రీరామ్‌రెడ్డి, నర్సింలుగౌడ్, మాజీ ఛైర్మెన్ బండ మహేందర్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యం. బంధయ్య, కె.మల్లేష్, వేమారెడ్డి, అబ్దుల్ అబ్బాస్, పామెన నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

నందివనపర్తిలో సన్నబియ్యం పంపిణీ

యాచారం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

నిరుపేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం యాచారం మండలపరిధిలో నందివనపర్తిగ్రామంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం సన్నబియ్యంపథకం అమలుచేస్తున్న సందర్భంగా గ్రామంలోని రెండురేషన్‌షాప్‌ల్లో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు రాచర్ల వెంకటేశ్వర్లు, బిఎన్ రెడ్డి కష్ట చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, జోగిరెడ్డి, మాజీ ఎంపిటిసి కొంగరి యాదగిరి, మూడేళ్ల వెంకట్‌రెడ్డి, నెర్రే శ్రీశైలం కాంగ్రెస్‌పార్టీ శ్రేణులుకలిసి సన్నబియ్యం ప్రారంభోత్సవకార్యక్రమంలోపాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం నిరుపేదలసంక్షేమ కోసం కట్టుబడి ఉందని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను త్వరలో అమలు చేస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఇందిరమ్మ ఇల్లు, భూభారతి, మరిన్ని సంక్షేమ పథకాలు త్వరలో ప్రారంభంకానున్నట్లు తెలిపారు. గతచరిత్ర చూస్తే కాంగ్రెస్‌పార్టీ హయాంలోనే సంక్షేమపథకాలు నిరుపేదలకు అందాయని గుర్తు చేశారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో నిరుపేదల ఆర్థిక అభివృద్ధికి సంక్షేమం జరిగిందన్నారు. ఉచితవిద్య, వైద్యం వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నివర్గాలవారికి ఫీజురీఎంబర్స్మెంట్ జరిగిందన్నారు. భవిష్యత్తులో ఫ్యూచర్‌సిటీతో ఈ ప్రాంతమంతా సికింద్రాబాద్ హైదరాబాద్ హైటెక్ సిటీకి మించిపోతుందన్నారు. రాబోవుతరాల వారికి భవిష్యత్తులో ఇదొక అద్భుత మహానగరంగా మారనుందని జోస్యం చెప్పారు. జిహెచ్‌ఎంసితో ఈ ప్రాంతమంతా మహానగరంలా మారి అభివృద్ధిలో దూసుకుపోతుందని ప్రజలు గమనించాల్సిందిగా కోరారు. పేదలసంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్‌ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎండి సాజిద్, ఎండి సాహిద్, ముచ్చర్ల యాదగిరి, తెలగమల్ల ప్రశాంత్, బర్ల జంగయ్య,మూలి రాజు, పంది సుధాకర్, పర్వతాలు, జంగయ్య, సాయి కిరణ్, శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు

ప్రవీణ్ పగడాల హత్యపై సిబిఐతో విచారణ..

-ఇబ్రహీంపట్నం నియోజకవర్గం క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ డిమాండ్

ర్యాలీ నిర్వహిస్తున్న క్రిస్టియన్ అసోసియేషన్

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య పై సీబీఐతో విచారణ జరిపించాలని పాస్టర్లు డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నంనియోజకవర్గం క్రిస్టియన్ పాస్టర్స్ ఆధ్వర్యంలో 500మందితో శాంతిర్యాలీని చేపట్టడం జరిగింది. ప్రవీణ్ పగడాల మరణం సాధారణమైంది కాదని, అది ముమ్మాటికీ హత్యేనన్నారు. ఆయన మరణించి ఇన్నిరోజులు కావొస్తున్నా ఇంతవరకు పోస్టుమార్టంరిపోర్టు బయటకు రాలేదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాలక ప్రభుత్వాలు కఠినమైనచర్యలు తీసుకోవాలన్నారు. ప్రవీణ్‌ది ప్రమాదమా, లేక హత్యా అనేది తేలాల్సి ఉందని, కాని 100శాతంమంది ఇది హత్యేనని భావిస్తున్నారన్నారు. కొంతకాలంనుంచి ఆయనకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయని చెప్పారని, ప్రవీణ్ పగడాల మరణంపై సిబిఐ విచారణ జరిపించాలని, నిజానిజాలు బయట పెట్టాలని నియోజకవర్గం క్రిస్టియన్ అసోసియేషన్ ఈసందర్భంగా నియోజకవర్గకేంద్రంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో నియోజకవర్గ నియోజకవర్గం అధ్యక్షులు పాస్టర్ దినకర్, నియోజకవర్గం క్రిస్టియన్ కో ఆర్డినేటర్ చెరుకూరి రాజు కార్యదర్శి దేవకుమార్, ప్రకాష్, కరుణాకర్, రవి కుమార్, సంజీవ, అజేయ్‌కుమార్ జైరాజ్, జయకుమార్, సైమన్, పీటర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా

పోలీసులు అరెస్టు చేసిన ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

సెంట్రల్ యూనివర్సిటీ భూములనుకాపాడాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా అని ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడు రామ్‌చరణ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ఎల్‌హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటి ముట్టడి కార్యక్రమానికి పిలుపునిస్తే పోలీసులతో ముందస్తు అరెస్టులు చేశారని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీలో 400ఎకరాలను దట్టమైన అటవీప్రాంతం ఎన్నో అటవీజంతువులు ఉన్నప్పటికీ కాంగ్రెస్‌ప్రభుత్వం వాటన్నింటినీ తొలగించే ప్రయత్నాలుచేస్తుందని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని నిలిపివేయాలని లేకుంటే రాష్ట్ర ఎల్‌హెచ్‌పిఎస్ పిలుపుమేరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. అరెస్టు అయినవారిలో రవి,రమేష్,సురేష్,మన్య,చందు,వినోద్,రాందాస్ తదితరులు ఉన్నారు.

కొమరబండలో పల్లకీసేవ

షాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

షాబాద్ మండలపరిధిలోని కొమరబండగ్రామంలో కొనసాగుతున్న శ్రీబుగ్గ రామేశ్వరస్వామిబ్రహోత్సవాల్లో భాగంగా బుధవారం అగ్నిగుండం, స్వామివారి పల్లకీసేవాకార్యక్రమాలు అంగరంగవైభవంగా నిర్వహించారు. దేవాలయం ప్రాంగణంలో అగ్నిగుండం ఏర్పాటుచేసి భక్తులు అగ్నిగుండంలోనుంచి నడిచారు. గ్రామస్థులు పాటలు పాడుకుంటూ ఉత్సహంగా పాల్గొన్నారు. ఈ ఉత్సవంలో గ్రామస్థులతోపాటు మండల ప్రజలు తరచివచ్చారు.

గ్రామపంచాయతీ, పారిశుధ్య కార్మికుల ఆందోళన

-నాలుగు నెలల నుంచి పెండింగ్‌లో వేతనాలు
-ఆర్థిక ఇబ్బందుల్లో కార్మికుల కుటుంబాలు
-బైఠాయించిన కార్మికులు..నిరసనలు,ఆందోళనలు

గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పారిశుధ్యకార్మికులు బైఠాయించి ఆందోళనచేస్తున్న దృశ్యం

శామీర్‌పేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

శామీర్‌పేట మండలపరిధిలోని వివిధగ్రామపంచాయతీల పారిశుధ్యకార్మికులకు గత నాలుగునెలల నుంచి వేతనాలు పెండింగ్‌లో ఉండటంతో కుటుంబాలు ఆర్థికంగ ఇబ్బందులు పడుతున్నట్లు వెంటనే బాకాయిలుగ ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియునాయకులు, గ్రామపంచాయతీకార్మిక నాయకులు ఆందోళన వ్యక్తంచేసి డిమాండ్‌చేశారు. బుధవారం శామీర్‌పేటమండలంలోని లాల్‌గడిమలక్‌పేట గ్రామపంచాయతీకార్యాలయంవద్ద పారిశుధ్య కార్మికులు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్‌చేస్తూ పంచాయతీ కార్యాలయం వద్ద బైఠాయించి ఆందోళన వ్యక్తంచేశారు. గత డిసెంబరునెల నుంచి మండలంలోని అన్నిగ్రామపంచాయతీల కార్మికులవేతనాలు పెండింగ్‌లో ఉన్నట్లు వారుపేర్కొన్నారు. లాల్‌గడిమలక్‌పేట్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులు పలువురు పేర్కొంటూ వేతనాలు సకాలంలో అందక జీవనవిధానాలు, ఆర్థికంగ ఇబ్బందులు ఎదురవుతున్నట్లు, వేతనాలు ఇవ్వక నిత్యావసరసరుకులు కొనుగోలుచేసి తెచ్చుకోలేనిపరిస్థితి ఏర్పడిందని అన్నారు. వెంటనే గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. ఇకనైనా రాష్ట్రప్రభుత్వం సంబంధిత అధి కారులు స్పందించి గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలుచెల్లించాలని పలువురు కార్మిక, యూనియన్లనాయకులు, పారిశుధ్యకార్మికులు కోరారు. గ్రామపంచాయతీల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీకార్యదర్శులు, ఎంపిఓ,డిఎల్‌పిఓ, ఇన్‌చార్జి డిపిఓ, సంబంధిత అధికారులు స్పందించి తగుచర్యలు తీసుకోవాలని వారు కోరారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

-కుల్కచర్ల ఎస్సై అన్వేష్‌రెడ్డి

అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ అన్వేష్‌రెడ్డి

కుల్కచర్ల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమంతంగా ఉండాలని కుల్కచర్ల ఎస్సై అన్వేష్‌రెడ్డి సూచించారు. బుధవారం కులకచర్ల మండలకేంద్రంలో చౌడపూర్ కులచ్చర్ల ఉమ్మడిమండలాల ప్రజలకు సైబర్‌మోసాలపట్ల అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈమధ్యకాలంలో సెల్ ఫోన్లు తీవ్రంగా చోరీ అవుతున్నాయని ఆవెంటనే మొబైల్ నెంబర్ లింక్ ఉండడం వల్ల అకౌంట్లోనుండి డబ్బులు మాయమవుతున్నాయని అన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న క్రమంలో వెంటనే సంబంధిత బ్యాంకుకు నేరుగానీ హెల్ప్‌లైన్ ద్వారాకానీ సంప్రతించి తాత్కాలికంగా అకౌంట్‌ని బ్లాక్‌చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్లో జరిగే వివిధమోసాలగురించి స్నేహితులకు,బంధువులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇలాంటిసంఘటనలు జరిగినవెంటనే హెల్ప్‌లైన్ నెంబర్ 1930కి ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను రక్షించాలి

-సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన

నిరసన తెలుపుతున్న సిపియం నాయకులు

రంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

తెలంగాణరాష్ట్రంలో ప్రభుత్వభూములకు రక్షణ కరువైపోయింది, విచ్చలవిడిగా భూములను ఆక్రమించుకుంటున్నారు. చివరికి విద్యాసంస్థలభూములనుకూడా వదలడంలేదు ఈసందర్భంగా జిల్లా కార్యదర్శివర్గసభ్యులు బోడ సామెల్ మాట్లాడుతూ ఉత్తరభారతదేశంలోనే అత్యంత ప్రతిష్మాత్మకమైన యూనివర్సిటీలలో హెచ్‌సియు ఒకటి. అలాంటి యూనివర్సిటీ భూములను గత కొద్దిరోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400ఎకరాల ప్రభుత్వభూమిని కాంగ్రెస్‌ప్రభుత్వం కార్పొరేట్‌శక్తులకు వేలంవేసి అమ్మే ఆలోచనలో ఉందని యూనివర్సిటీ విద్యార్థులు ఆభూములను కాపాడుకోవాలని అక్కడ ఉన్న ప్రకృతిని రక్షించుకోవాలని పక్షులు, జంతువులుకు రక్షణకల్పించాలన్న ఉద్దేశంతో సామరస్యంగా నిరసనకార్యక్రమం తెలియజేస్తే ప్రభుత్వము పోలీస్ బలగాలతో విద్యార్థులను చాలాకిరాతకంగా ఈడ్చుకుంటూ పోలీస్ వాహనాలలో ఎక్కించుకొని అక్రమంగా అరెస్టుచేసి కేసులు పెట్టింది, దేశంలో బిజెపి ప్రభుత్వం బుల్డోజర్లను ఎలా అనుసరిస్తుందో కాంగ్రెసు ప్రభుత్వం కూడా హెసియువిద్యార్థులపై బుల్‌డోజర్లను అనుసరిస్తుందని సిపిఎంపార్టీ జిల్లాకార్యదర్శివర్గసభ్యులు బోడ సామెల్ అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వవిద్యాసంస్థల భూములు అక్రమాలకు గురవుతున్నా ఈప్రభుత్వం పట్టించుకోకుండా కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పి భూములని అమ్మే ఆలోచనలో ఉందని అన్నారు. విద్యార్థులకు వసతిగృహాలకు సరైన సౌకర్యాలు లేక సొంతభవనం లేక రాష్ట్రంలో ఉన్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. వారికి సొంతభవనాలు కట్టించాల్సిందిపోయి, ప్రభుత్వ భూములను వేలంవేసి అమ్ముకునే ధోరణిలో ప్రభుత్వం ఉందని అన్నారు. అంతేకాదు పేదలకు కనీసం ఉండడానికి గుడిసెలువేసుకోవడానికి గుంటభూమిలేదని అలాంటివారికోసం ఈప్రభుత్వము విద్యార్థులకు యూనివర్సిటీ భూములను కాపాడవలిసిందిపోయి కార్పొరేట్ వ్యక్తులకు అమ్ముతుందన్నారు. దీన్ని సిపిఎం తీవ్రంగా ఖండించింది. ఈ ఆలోచన మానుకోకుంటే హైదరాబాద్‌సెంట్రల్‌యూనివర్సిటీ భూములను ఆయూనివర్సిటీకి ఇవ్వకుండా కార్పొరేట్ శక్తులకు అప్పచెప్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సిపియం పార్టీ జిల్లాకమిటీ సభ్యులు జంగయ్య, జగన్, పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యదర్శి చింతపట్ల ఎల్లేశ, జిల్లా ఉపాధ్యక్షులు చంటి, శ్రీకాంత్, పార్టీ మున్సిపల్ కమిటీ సభ్యులు ఎర్పుల వీరేషం, మల్లెల నర్సింహా, హనుమంతు,శివ,వినయ్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి మాజీ సర్పంచ్ భారీ విరాళం



విరాళం అందజేస్తున్న మాజీసర్పంచ్ వెంకటయ్యగౌడ్

నందిగామ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

నందిగామ మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్‌నేత, మాజీ సీనియర్ సర్పంచ్ ఎదిరె వెంకటయ్యగౌడ్ అయ్యప్ప ఆలయ నిర్మాణం కోసం మంగళవారం గురుస్వామి గిరిషన్‌నాయర్ సమక్షంలో రూ.8 లక్షలు ప్రకటించారు. ఆలయం పైకప్పుకు అయ్యేఖర్చులు తానే భరిస్తానని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఆలయకమిటీసభ్యులు వెంకటయ్యగౌడ్‌ను సన్మానించారు. ఈకార్యక్రమంలో బి.సుదర్శన్‌గౌడ్, దేపల్లె అశోక్‌గౌడ్, మాజీ జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్, బి.లక్ష్మయ్యయాదవ్, మాజీసర్పంచ్ వంకాయల రామన్న, మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్‌గౌడ్, చంద్రపాల్‌రెడ్డి, బిజెపినేత దేపల్లె అశోక్‌గౌడ్, ఎం. కుమార్‌గౌడ్, బి.కృష్ణ, బి.జంగయ్యగౌడ్, ఎదిరే కుటుంబసభ్యులు అశోక్‌గౌడ్, ఎదిరే శ్రీహరిగౌడ్, శ్రీధర్‌గౌడ్, ఎదిరే వరుణ్‌చంద్రగౌడ్ స్వాములు ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం..

షాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

మండలంలోని చందనవెల్లి గ్రామంలో బుధవారం చలివేంద్రాన్ని కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నాయకులు చేవెళ్ల స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకుల మనోహర్ జన్మదిన సందర్భంగా చందనవెల్లిగ్రామంలో చలివేంద్రం ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. చలివేంద్రంద్వారా వేసవిలో బాటసారులు, బస్‌స్టాండ్‌కు వచ్చే ప్రయాణికుల దాహార్తితీర్చడం సంతోషకరమని, భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను మరింతగావిస్తరించి ప్రజలమన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో న్యాయవాది బాల్‌కిషన్, మహెందర్‌రెడ్డి, గోపాల్, మంగళి రామస్వామి,మహేందర్,నర్సింలు,శ్రీహరి,సత్తయ్య, బోనాల వెంకటేష్,అంజయ్య,కిష్టయ్య,రాంచందర్,రాజమల్లు, గిరిబాబు, బిక్షపతి,అంజయ్య,జంగయ్య,చంద్రయ్య,పెంటయ్య పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ డబ్బుల అందజేత

షాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

గేదె మృతిచెందిన ఘటనలో పిఎసిఎస్ చైర్మన్ బాధిత మహిళారైతుకు ఇన్సూరెన్స్ డబ్బులను బుధవారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎసిఎస్‌ద్వారా రుణం తీసుకున్న మేకల సరస్వతి గేదెను కొనుగోలుచేసిందని గేదెకు ఇన్సూరెన్స్ చేయించడంతో రూ.95వేలు ఇన్సూరెన్స్ క్లెయిమ్‌అయిందన్నారు. పాడిపరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ప్రతిరైతు తమపశువులకు ఇన్సూరెన్స్ చేయించుకొని ట్యాగ్ వేయించాలన్నారు. కార్యక్రమంలో మచ్చేందర్, రైతులు పాల్గొన్నారు.

తెల్ల రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ

సన్నబియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

షాద్‌నగర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

ఫరూఖ్‌నగర్‌మండలం లింగారెడ్డిగూడగ్రామంలో బుధవారం సన్నబియ్యంపంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రంగంపల్లి రమేష్‌గౌడ్, గ్రామకమిటీ అధ్యక్షుడు రంగంపల్లి సురేష్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మల్లేష్‌యాదవ్, నాయకులు చీపిరి గణేష్‌యాదవ్, ఎండి ఫకీర్‌పాష, రంగంపల్లి వెంకటేష్‌గౌడ్, పయ్యల హరికృష్ణయాదవ్, యాసిన్, రవిగౌడ్, మహదేవ్, నర్సింలు, కావలి రఘు, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ